# పొంగే వయసు ★

రచన:
ఋషి(శ్రీ) కోరా (B.A.)

నెలాఖరు. ఈ టైమ్‌లో అక్కయ్య దగ్గర డబ్బులుండవని తనకు తెల్సు.

టరమ్ ఫీజు కట్టమని ఎనభై రూపాయలిస్తూ 'ఈ నెల చాలా జాగ్రత్తగా వాడాలమ్మా, డబ్బు' అని అమ్మతో చెప్పటం తాను విన్నాడు. కానీ రికార్డు లేకుండా క్లాసుకు రానివ్వనన్నాడు కెమిస్ట్రీ లెక్చరర్. డబ్బులేదని తెల్సి కూడా అక్కను డబ్బడగాలంటే మనస్కరించలేదు భావనాఋషికి. కానీ రికార్డు అవసరం. ఎలా గోలా తెగింపు చేసుకొని డబ్బు అడగాలనే ఉద్దేశంతో కూరలు తరుగుతున్న విజయ వద్ద కెళ్ళి మోకాళ్ళమీద కూర్చొని, తలవంచుకొని వోరకంటితో విజయవైపు చూస్తూ 'అక్కా' అని పిలిచాడు.

విజయ తలెత్తి 'ఏమిటీ?' అన్నట్లు చూసి తన పని చేసుకోసాగింది.

'రికార్డు కొనాలక్కా' అన్నాడు వోరకంటితో విజయ వైపు చూస్తూ.

'రికార్డా?' అన్నది విజయ తలెత్తి.

'అది లేకుండా క్లాసుకు రావద్దన్నారక్కయ్యా!' తలవంచుకునే అనేశాడు.

'డబ్బులున్నదీ, లేనిదీ నీకు తెలుసుగా?' అన్నది కాస్త విసురుగా.

'తెలుసు, కానీ...'

మారు మాటాడకుండా లేచి బ్యాగ్‌లో నుంచి పది రూపాయల నోటు తీసిచ్చింది. ఆ నోటును అందుకొని 'మా మంచి అక్క' అంటూ అరచేతిని ముద్దుపెట్టుకుని పరుగులాంటి నడకతో వెళ్ళిపోయాడు.

హుషారుగా వెళ్తున్న తమ్ముడి వైపు అదోలా చూస్తూ డబ్బు లెక్కపెట్టింది. మూడు వందలకుగాను మూడు పదులు మాత్రమే మిగిలాయి. 'వీటితో నెలంతా గడవాలి. ప్చ్! ఏం బ్రతుకులో' అని అనుకుంటూ స్కూలుకు టైమవటంతో కూర స్టవ్ మీద పెట్టి, చూస్తూండమని తల్లితో చెప్పి స్నానానికి వెళ్ళింది విజయ.

ఉన్న మూడు ఫుల్ వాయిల్ చీరల్నీ మార్చి మార్చి చూసింది. ఏ చీర కట్టుకోవాలో ఓ పట్టాన తేలలేదు విజయకు. ఎందుకంటే చీరలన్నీ ఒకేలా ఉన్నాయి. దాదాపు సంవత్సరం నుంచి ఆ మూడు చీరలే వాడటాన ఉతికి నప్పటికినీ పాతచీరలలానే కనబడుతున్నాయి.

అలాంటి ఫుల్ వాయిల్ చీరతో, టిఫిన్ బాక్సు తీసుకొని వెళ్ళొస్తానంటూ బయలుదేరిన విజయను చూస్తూంటే శాంతమ్మ మనసు తరుక్కుపోతోంది.

'ఈ నెల్లోనన్నా ఓ చీర కొనుక్కోరాదటే' శాంతమ్మగారు అనీ అనకముందే గిరుక్కున వెనుదిరిగి ఏదో అనబోయినదల్లా స్కూలుకు టైమవటంతో గబగబా వెళ్ళిపోయింది. ఇదే వేరొక టైమ్‌లో గనక అయితే గంటసేపు పోట్లాడేదే, వచ్చిన జీతమంతా ఇంటి ఖర్చులకు, భావనా చదువులకే సరిపోతుందని.

కోపంగానూ, ఎండ ఎక్కువగానూ ఉండటం చేత త్వరత్వరగా పడుతున్నాయి అడుగులు.

ఇంతకుముందే బస్ వెళ్ళటంతో తను వెళ్లాల్సిన రూట్‌కు మరో అరగంట దాకా బస్ లేదు. రిక్షాలో వెళ్ళాలంటే ఎంతలేదన్నా

(తరువాయి 85 వ పేజీలో)

కోడలి వేపు చూడటానికే అసహ్య పడుతున్న దానిలా గోడవాసరా చేసుకొంటూ బయటకు వెళ్ళిపోయింది కాంతమ్మ.

రాత్రి ఎనిమిదిన్నరైంది.

అందరి భోజనాలూ పూర్తైనాయి. వసంత వంటిల్లు సర్దే ప్రయత్నంలో వుంది. పాత్రల చప్పుడు తిన్నగా కాంతమ్మ పడుకున్న మంచం వరకూ వినిపిస్తోంది.

సాయంత్రం నుంచీ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న కాంతమ్మకు- ఈ సమయం అనువైనదిగా తోచింది. మరో పావుగంట దాకా వసంత వంటింట్లోంచి బయటకు రాదు. ఆమెక్కావాల్సింది కూడా అదే.

అంతక్రితమే భోజనం పూర్తి చేసి, పడక్కుర్చీలో వాలి భుక్తాయాసం తీర్చుకొంటున్న కొడుకునూ, చిన్నగా మంచం వద్దకు రమ్మని పిల్చింది కాంతమ్మ.

తల్లి దగ్గిరగా వొచ్చి మంచం పక్కనే వున్న స్టూలు లాక్కుని కూర్చుంటూ "ఎందుకమ్మా పిల్చావు?" అని ప్రశ్నించాడు రామారావు.

కొడుకలా సౌమ్యంగా పల్కరించటం చాలా ఆనంద దాయకమైందామెకి. "ఒరే అబ్బాయ్! ఈ టైఫాయిడ్ వల్ల నేనెటూ మంచంలోంచి లేవలేను. నువ్వేమో ఆఫీసు, క్లబ్బూ అంటూ రాత్రి పొద్దుపోయాక యింటి కొస్తావు. ఇది తెలిసి నీ పెళ్ళాం యేం చేస్తుందో చూశావా!" అంది ఉపోద్ఘాతంగా.

రామారావుకి ముక్కుమీదే వుంటుంది కోపం. అతను సౌమ్యంగా వున్నట్లే వుంటాడు, అంతట్లోకే కోపంతో వూగి పోతాడు. కొడుకు తత్వం బాగా తెలుసున్నది గనుకనే కాంతమ్మ ప్రస్తావన అలా ఇన్ డైరెక్ట్ గా ప్రారంభించింది.

"ఏమిటమ్మా నువ్వనేది?" అన్నాడు కోపంగా రామారావు.

"నేను అనేందుకేముంది నాయనా! ఈ రోజు నీ భార్య ఎంత దొంగపని చేసిందో వింటే నువ్వు ఏమైపోతావా అని నాకు భయంగా వుందిరా!"

"ఏమిటీ! వసంత చేసిందా?"

"అవున్రా! నీ భార్య, యింకా, నా కోడలు వసంత గురించే నేను చెప్పేది"

"ఏం చేసిందమ్మా?" ఆత్రంగా అడిగాడు రామారావు.

"ఏం చేసిందా? మన ఇంటా వంటా లేని పన్చేసింది. కులానికి మచ్చ తెచ్చే పన్చేసింది. మన వంశాన్ని మంటగల్పే పన్చేసింది. వసంత యింత పన్చేసిందంటే



కవితా ఆర్ట్స్ ప్రొడక్షన్స్
"ప్రెసిడెంటు పేరమ్మ"
కలర్ చిత్రంలో
కవిత - నూతన్ ప్రసాద్